క్లుప్తంగా

రైతులకు ఆర్థిక సాయం



రైతుకు నగదు అందిస్తున్న సాంబశివారెడ్డి

శింగనమల: నార్పల మండలం జంగంరెడ్డిపేటకు చెందిన రైతు విజయభాస్కర్‌రెడ్డి, ఆయన సోదరులకు చెందిన 6 గడ్డి వాములకు ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి తన వంతుగా రూ.60 వేలు ఆర్థికసాయం అందజేశారు. నార్పల మండల వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి రూ.40 వేలు ఆర్థిక సహాయం చేశారు. రైతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఆసరా సంబరాలు

యల్లనూరు: స్థానిక జెడ్పీ హైస్కూల్లో శనివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా సంబరాలను నిర్వహిస్తున్నట్లు వైకేపీ ఏపీఎం ముత్యాలప్ప తెలిపారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరై డ్వాక్రా సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కు పంపిణీ చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొనాలని కోరారు.

గుత్తి: పట్టణంలోని ఎంఎస్ ఫుట్‌బాల్ మైదానంలో శనివారం వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం చెప్పారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఉదయం డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కు అందిస్తారన్నారు. లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నరసింహులు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఆలూరు రమణారెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్

బుక్కరాయసముద్రం: స్థానిక గాంధీ నగర్‌లో వైఎస్సార్‌సీపీ కార్యకర్త నరసింహులు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ సీనియర్ నేత ఆలూరి రమణారెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్ నరసింహులు ఇంటికి చేరుకుని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ సీపీ నేత కొండమ్మ, వార్డు మెంబర్ ప్రసాద్ ఉన్నారు.

5న అరుణాచలానికి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసు

తాడిపత్రి టౌన్: అరుణాచల పుణ్యక్షేత్రంలో ఈనెల 5న జరగనున్న పౌర్ణమి వేడుకలను తాడిపత్రి డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసు నడుపనున్నట్లు ఆర్టీసీ డీఎం శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీ బయలు దేరి 6వ తేదీ అరుణాచలం చేరుకుని ఆదే రోజు సాయంత్రం అరుణాచలం నుంచి తాడిపత్రి రానున్నట్లు పేర్కొన్నారు. పెద్దలకు రూ.1,430, పిల్లలకు రూ.750 చార్జీ వసూలు చేస్తామని తెలిపారు. ఈనెల 3 నుంచి పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్న గ్రామీణ విద్యార్థులు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నా పరీక్షకు సంబంధించిన హాల్ టిక్కెట్‌ను బస్సులో కండక్టర్‌కు చూపించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తడి, పొడి చెత్తపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు.

తాడిపత్రి టౌన్: పట్టణంలో శుక్రవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛ మాషాల్ మార్చ్ నిర్వహించారు. స్థానిక అశోక్‌పిల్లర్‌మీదగా సీబీరోడ్డులో ప్లాస్టిక్ నిషేధం, తడి, పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై మున్సిపల్ అధికారులు, సిబ్బంది నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, పీఆర్‌ఓ సతీష్‌కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, సీఎంఎంయా తులసి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్ట్

యాడికి: పిన్నెపల్లె గ్రామానికి చెందిన ఓ యువతిని గత ఫిబ్రవరి 17న అదే గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి తన స్నేహితులు వెంకటరాముడు, హొన్నూరు, రవి, చంద్రతో కలిసి యువతి ఇంటి వద్ద కిడ్నాప్ చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకోవడంతో వారు పారిపోయారు. మరుసటి రోజు భాస్కర్‌రెడ్డి, హొన్నూరు, వెంకటరాముడును ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి పట్టుకొని రిమాండ్‌కు తరలించిన విషయం విదితమే. ఈ కేసులో పారిపోయిన అనంతపురం బీజేపీ కాలనీకి చెందిన చంద్ర శుక్రవారం యాడికి మండలం కోనరోడ్డులో ఉండటంతో అరెస్ట్ చేశారు. నిందితుడిని జడ్జి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేద మహిళలకు ఆసరా అండ

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి





మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, కల్లూరులో సమావేశానికి హాజరైన మహిళలు

గార్లదిన్నె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం డ్వాక్రా మహిళలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరులో వైఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో వైఎస్సార్ ఆసరా సంబరాలు జరిగాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మహిళలకు దగా చేసిందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాటి పాదయాత్రలో మహిళ సంఘాల సభ్యుల కష్టాలను తెలుసుకుని డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారన్నారు. ఈ మేరకు వరుసగా మూడో ఏడాది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నారన్నారు. మహిళ సాధికారితే లక్ష్యంగా వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు, సున్నావడ్డీ రుణాలు, అమ్మఒడి, ఈబీసీ నేస్తం, వసతి దీవెన, విద్యాదీవెన వంటి పథకాల ద్వారా మహిళల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారన్నారు. నారా లోకేష్ పాదయాత్ర వల్ల టీడీపీలోనే వ్యతిరేకత వస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మహిళ సంఘాల సభ్యులంతా వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు.అలాగే ఓటు అనే ఆయుధంతో టీడీపీకి బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత మండలంలో 928 సంఘాల్లోని 9,118 మంది మహిళ సంఘం సభ్యులకు రూ.7.65 కోట్లు మెగా చెక్కును అందజేశారు. ఎంపీపీ వెంకటనారాయణ, జెడ్పీటీసీ సంధ్యారాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరేంద్ర, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, పాలి ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ పరంధామ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, నాయకుడు అశోక్, కల్లూరు ఎంపీటీసీ నాగరత్నమ్మ, తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ విజయభాస్కర్, వైకేపీ ఏపీ రవీంద్ర, ఏపీఎం శ్రీరాములు, కోఆప్షన్ మెంబర్ బాబా యూనీస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ లబ్ధిని మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్ : కులమత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేయడంలో దేశ చరిత్రలో ప్రథమ సీఎంగా మన జగనన్న నిలిచారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 17వ వార్డు(హరిజనవాడ)లో శుక్రవారంమధ్యాహ్నం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. యల్లనూర్ రోడ్డు విజయలక్ష్మి థియేటర్ వద్ద ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు స్వాగతం పలికారు. వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు శివయ్య, దూల రఘు, రాజేష్, బాల కుళ్లాయిప్పతో కలసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలనె వెంటనే పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాతుతూ సీఎం జగనన్న పాలనలో సంక్షేమ, అభివృద్ధి పరుగులు తీస్తున్నాయన్నారు. నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు అర్హత కల్గిన ప్రతి లబ్ధిదారుడికి అందడంతో జగనన్న వారి గుండెల్లో నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వృద్ధులు, మహిళలు, వికలాంగులు, యువకులను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు రంగనాథరెడ్డి, రాఘవేంద్ర, మాజీ కౌన్సిలర్లు బాబు, రంగనాథరెడ్డి, వరదలయ్య, డీవీకుమార్, విజయభాస్కర్, నాయకులు ఆకుల పెద్దనాగిరెడ్డి స్టోర్ శ్రీరాములు, గురుశంకర్, బాబయ్య, దివాకర్, అంబటి రాఘవేంద్రారెడ్డి, వాసుదేవరెడ్డి, గడ్డం గణేష్, మున్సిపల్ డీఈ వెంకటసుబ్బయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, 17వ సచివాలయ అడ్మిన్ సెక్రటరీ శ్రావణి, వీఆర్‌ఓ శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి ముంగిటకే సంక్షేమం



మహిళకు సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: రాష్ట్రంలో పేదల ఇంటి ముగింటకే సంక్షేమ పథకాలు అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జన చైతన్యనగర్, గాయత్రీనగర్, శర్మాస్ కాలనీల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ, విద్యుత్, ఇంటి బిల్లుల సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. సీఎం జగన్ అన్న సచివాలయాలను ప్రవేశపెట్టి వేలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు లక్షల మందికి వలంటీర్లుగా అవకాశం కల్పించారన్నారు. దీంతోపాటు ప్రజలు ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇళ్ల వద్దే పథకాలు అందేలా చూస్తున్నారన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికి మాత్రమే పథకాలు వచ్చేవన్నారు. జగనన్న ప్రభుత్వంలో కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన అన్ని కుటుంబాలకు పథకాలు వర్తింపజేస్తున్నారన్నారు. సీఎం జగన్ చేపడుతున్న అభివృద్ధిని టీడీపీ నాయకులు ఓర్వలేక ఎల్లో మీడియా ద్వారా బురద జల్లుతున్నారని విమర్శించారు. ఎంపీపీ సునీత, సీనియర్ నేత ఆలూరి రమణారెడ్డి, సర్పంచ్ పార్వతి, మండల కన్వీనర్ అంకే నరేష్, తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ తేజోత్స్న, ఎంపీటీసీలు కాలువ వెంకటలక్ష్మి, సుజాత, నాయకులు పూల నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, కొండమ్మ, చంద్రమోహన్, శేషానందరెడ్డి, రాజారెడ్డి, సూరి, లక్ష్మి నారాయణ, బుల్లే రాజా, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



మృతురాలి కుమార్తెకు ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం

పామిడి: పామిడమ్మ సచివాలయ పరిధిలోని వీకే ఆదినారాయణరెడ్డి కాలనీకి వడ్డే సుంకురత్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మెప్మా టీఎంసీ చంద్రశేఖర్, సచివాలయ అడ్మిన్ నాగరాజు, వైఎస్సార్‌సీపీ 3వ వార్డు ఇన్‌చార్జ్ రజాక్ శుక్రవారం వైఎస్సార్‌సీపీ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను మృతురాలి కుమార్తెకు అందించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ ఈశ్వరయ్య, వలంటీర్లు పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్: స్థానిక 3వ వార్డు రజకవీధి నివాసం ఉంటున్న వార్డు వలంటీర్ శంకరదేవ్ తండ్రి ఈశ్వరయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. దీంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను వార్డు సచివాలయ ఉద్యోగులు అందజేశారు. వలంటీర్ కుటుంబ సభ్యులను మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా పరామర్శించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు.

ఇంజినీర్ల నిర్లక్ష్యంపై కౌన్సిలర్ల ఆగ్రహం

- పనితీరు మార్చుకోవాలని చైర్‌పర్సన్ భవాని హితవు



ఇంజినీరింగ్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో పట్టణంలో అభివృద్ధి కుంటుపడుతోందంటూ అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు మండిపడ్డారు. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు రంగమ్మ, సుధాకర్, నాగరత్న, మహాలక్ష్మి, నీలావతి, జేసీబీ.చాంద్‌బాషా, సుమోబాషా, టీడీపీ కౌన్సిలర్లు పవన్‌గౌడ్, కృపాకర్, అంజనేయులు, కోఆప్షన్ సభ్యులు ఫ్లైయింగ్‌మాబు, రాజశేఖర్ మాట్లాడుతూ తమ వార్డుల్లో పైప్‌లైన్ లీకేజీలు, తాగునీటి సమస్యలు, అభివృద్ధి పనుల విషయమై ఇంజినీర్లకు అనేకమార్లు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. అత్యవసర సమయంలో ఫోన్ చేసినా అధికారులు జవాబివ్వడం లేదంటూ వారు అసహనం వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ భవాని స్పందిస్తూ ప్రజాప్రతినిధుల ఫోన్‌లు లిఫ్ట్ చేసేంత తీరిక అధికారులకు లేదా అని ఆమె ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిష్కారించాల్సిన అధికారులు ప్రతిసారీ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆమె ఎంఈ విశ్వనాథ్, డీఈ హేమచంద్ర, ఏఈ శ్రీకాంత్‌పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 33వ వార్డు కౌన్సిలర్ విద్యారాణి మాట్లాడుతూ తన వార్డులో డ్రైనేజీ నిర్మాణం నాసిరకంగా ఉండటం వల్ల మురుగు ముందుకు పారడం లేదని ఫిర్యాదు చేశారు. కమిషనర్ బండిశేషన్న బదులిస్తూ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలోపం కారణంగా పనుల్లో నాణ్యత లోపించినట్లు ఫిర్యాదులు అందితే మీ జీతాల్లో నుంచి కట్ చేస్తామని హెచ్చరించారు. ధర్మవరం రైల్వేగేట్ రోడ్‌ను 60 అడుగుల రోడ్డుగా విస్తరణ చేయనున్న నేపథ్యంలో రోడ్డుకిరువైపులా ప్రభావితమైన ఇళ్ల యజమానులు 112 మందికి స్ట్రక్చరల్ వాల్యుయేషన్ కింద రూ.1.28 కోట్లు చెల్లించేలా కౌన్సిల్ తీర్మానం చేసింది. అలాగే రోడ్డు విస్తరణలో భాగంగా పోవు భవనాల యజమానులకు టీడీఆర్(ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవలప్‌మెంట్ రైట్ సర్టిఫికెట్)లను అందజేసేందుకు కౌన్సిల్ తీర్మానం చేసింది. వీటితో పాటు పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

ఎమ్మెల్యే వైవీఆర్‌కు కృతజ్ఞతలు

గుంతకల్లు పట్టణ ప్రజల నాలుగు దశాబ్దాల నాటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కలను సాకారం అయ్యే దిశగా కృషి చేసి ప్రభుత్వం నుంచి గెజిట్ విడుదల చేయించిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి కౌన్సిల్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చైర్‌పర్సన్ ఎన్.భవాని తెలియజేశారు.

మూడు రాజధానుల చట్టం అమలు చేయాలి



మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

గుంతకల్లు రూరల్: ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన మూడురాజధానుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలని రాయలసీమ విమోచన సమితి అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి కోరారు. రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పాతకొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలోనే రాజధాని హైకోర్టును ఏర్పాటు చేయాలని, న్యాయరాజధాని కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేసి భవిష్యత్తులో బెంచ్‌లుగా విభజించాలని కోరారు. రాయలసీమ లోనూ మినీ సెక్రటేరియట్ ఏర్పాటు చేసి ఒక సెషన్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలన్నారు. వికేంద్రీకరణపై శ్రీభాగ్, శ్రీకృష్ణ కమిటీ, జీఎస్ రావు కమిటీల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీలు కేటాయించాలని కోరారు.

జిల్లా స్థాయి వైవీఆర్ క్రికెట్ టోర్నీకి శ్రీకారం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: నక్కనదొడ్డి గ్రామంలో జిల్లా స్థాయి వైవీఆర్ క్రికెట్ టోర్నీ నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా నక్కనదొడ్డి, పాతకొత్తచెరువు, నరసాపురం గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని కలిసి విషయాన్ని తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే టోర్నీ నిర్వహణకు తనవంతు ఆర్థిక సాయాన్ని అందజేయడంతో పాటు, విజేతగాజట్టుకు ప్రథమ బహుమతిగా ఇవ్వనున్న నగదును అందజేశారు. ఏప్రిల్ మొదటి వారం తర్వాత టోర్నీ నిర్వహిస్తామని తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నక్కనదొడ్డి సుంకన్న, శ్రీనివాస్ సాగర్, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి



సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే తనయుడు, వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన 32వ వార్డులోని శ్రీనివాసపురం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట 35వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర, వైఎస్సార్ సీపీ నాయకులు నాగభూషణం, గంగాధర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయం తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న ఆర్డీఓ రవీంద్ర

గుత్తి రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ రవీంద్ర శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ స్పందన వినతులు, సచివాలయ సేవలపై తహసీల్దార్ మహబూబ్ బాషాను అడిగి తెలుసుకున్నారు. స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పట్టాదారు పాసుపుస్తకాలు సకాలంలో వచ్చేలా చూడాలన్నారు. సేవలపై జాప్యం జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటామన్నారు. డీటీ శ్రీలత, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో తెలుగు భాషపై పట్టు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: పుస్తక పఠనంతో విద్యార్థులకు తెలుగు భాషపై పట్టు పెరుగుతుందని డిప్యూటీ డీఈవో శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం తిమ్మాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందించిన తిమ్మాపురం తీగమల్లెలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ డీఈఓ శంకర్ ప్రసాద్, అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంస్కృత ఉపన్యాసకులు సుధామవంశీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల చేత పుస్తకాన్ని రాయించిన తెలుగు ఉపాధ్యాయుడు దాసరి చంద్రమోహన్‌ను అభినందించారు. సభాధ్యక్షుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్ ఆధ్వర్యంలో పుస్తక ముద్రణకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేసిన దివాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డిని సత్కరించారు.

సంక్షిప్త సమాచారం

చలో ఢిల్లీ పోస్టర్ల విడుదల

గుత్తి: పట్టణంలోని జడ్‌వీరారెడ్డి కాలనీలో శుక్రవారం చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ప్రజా సంఘాల నాయకులు విడుదల చేశారు. ప్రజా సంఘాల నాయకులు నిర్మల, మున్ని, మల్లేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గుత్తి రూరల్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్‌రావు, కార్యదర్శి షౌకత్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహబూబ్ బాషాతో కలిసి జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు 2018 నుంచి బకాయి ఉన్న డీఆర్ అరియర్లను సత్వరమే విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గతేడాది జనవరి నుంచి డీఏలు మంజూరు చేయాలన్నారు. జేఏసీ కోశాధికారి వెంకటేష్, డీటీ శ్రీలత, ఆర్ఐ సందీప్, జేఏ శంకర్, వీఆర్‌ఓలు రంగయ్య, నాగరాజు, పవిత్ర, శారద, నాగరత్న పాల్గొన్నారు.

మట్టి పెల్లలు మీద పడి కూలీకి గాయాలు

గుత్తి రూరల్: బసినేపల్లి గ్రామంలో శుక్రవారం మట్టి పెల్లలు మీద పడి ఓ కూలీ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రంగయ్య కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. ట్రాక్టర్‌లో మట్టి లోడ్ చేసే క్రమంలో మట్టిని గంపలోకి వేసుకుంటుండగా ఒక్కసారిగా మట్టి పెల్లలు మీద పడి మట్టిలో కూరుకుపోయాడు. గమనించిన తోటి కూలీలు పారలతో వెంటనే మట్టిని తొలగించి అపస్మారక స్థితిలో ఉన్న రంగయ్యను గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు అనంతపురం తరలించారు.

ప్రశాంతంగా వేలం

యాడికి: పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం బస్టాండు ప్రతి ఫలాదాయపు వేలం పాట ప్రశాంతంగా జరిగింది. గ్రామానికి చెందిన కోటి వెంకటరాముడు రూ.2.5 లక్షలకు వేలం దక్కించుకున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ ఈఓ ఎర్రిస్వామి తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, సర్పంచు అనురాధా, ఉప సర్పంచు కాసా చంద్ర మోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నార్పల: నార్పల మేజర్ పంచాయతీకి బస్టాండ్, వారపు సంత, మరుగుదొడ్ల నుంచి రూ.8.13 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. బస్టాండ్‌ను పులిరాజు రూ.4,05,000, వారపు సంతను గోపాల్ రూ.2,90,000 లకు, మూత్రశాల, మరుగుదొడ్లను రూ.1,18,000 శివ సొంతం చేసుకున్నారు. గతేడాది కంటే రూ.1,07,000 ఆదాయం పెరిగినట్లు ఈఓఆర్డీ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అశ్వత్థనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

గుత్తి: పట్టణంలోని అనంతపురం రోడ్డులోని కోళ్లఫారంలో శుక్రవారం ప్రమాదవశాత్తు ఇనుప రాడ్డు తగిలి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడాడు. వివరాలు.. చెట్నేపల్లికి చెందిన సుంకన్న గుత్తిలోని అనంతపురం రోడ్డులో కోళ్లఫారంలో కోడిని పట్టుకుంటున్న సమయంలో రాడ్డు తలకు బలంగా తగిలింది. అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కర్ణాటక మద్యం పట్టివేత

గుంతకల్లు: హనుమేష్ నగర్‌కు చెందిన బోయరాజు, పల్లె ఉషాకిరణ్ కర్ణాటక మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు సెబ్ సీఐ మహేష్‌కుమార్ తెలిపారు. అయితే ఉషాకిరణ్ పారిపోగా రాజును అరెస్ట్ చేశామన్నారు. నిందితుల నుంచి 192 టెట్రా ప్యాకెట్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు.

వాహనాల వేలం

యాడికి: స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం గుత్తి ఎక్సైజ్ సీఐ వరలక్ష్మీ, యాడికి ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో వాహనాలు వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా 12 బైక్‌లకు జీఎస్టీతో కలిపి మొత్తం రూ.1,51,158 వచ్చినట్లు వారు తెలిపారు.

పదో తరగతి విద్యార్థిని అదృశ్యం

గుత్తి: పట్టణానికి చెందిన ఓ పదో తరగతి విద్యార్థిని అదృశ్యమైంది. పెద్దవడుగూరు మండలం గుత్తి–అనంతపురం గ్రామానికి చెందిన ఓ బాలిక గుత్తి పట్టణంలోని కర్నూల్ రోడ్డులో ఉన్న జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. విద్యార్థిని శుక్రవారం పాఠశాలకు వచ్చింది. అయితే కాసేపటికే కనిపించకుండా పోయింది. ఆ బాలికకు సంబంధించిన బ్యాగు పాఠశాలలోనే ఉన్నాయి. విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు కూడా గాలింపు చర్యలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పుట్లూరు: ఏ.కొండాపురం గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. తాడిపత్రికి చెందిన రాఘవేంద్ర(30) బైక్‌పై అనంతపురం బయలుదేరాడు. ఏ.కొండాపురం వద్ద డివైడర్‌ను ఢీ కొనడంతో తీవ్రగాయాలపాలై అక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

కూర్మ అలంకారంలో శ్రీరాముడు

తాడిపత్రి టౌన్: స్థానిక ఏటిగడ్డపాలెంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం రాత్రి కూర్మ అలంకారంలో శ్రీరాముడు భక్తులకు దర్శనమిచ్చారు.

యర్రగుంట్లలో వనభోజనాలు

గార్లదిన్నె: యర్రగుంట్లలో శుక్రవారం ప్రజలు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామనవమి పండుగ మరుసటి రోజు గ్రామంలో వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా గ్రామంలో ప్రజలు ఉదయాన్నే నిద్రలేచి వంట సామగ్రి అంతా గంపలో వేసుకొని గ్రామం మొత్తం ఒకేసారి సమీపంలోని వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి అక్కడే భోజనాలు చేసుకొని సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. సాయంత్ర మళ్లీ గంప తలమీద పెట్టుకొని ఆయా గ్రామాల్లో రాముని చిత్ర పటంతో ఊరేగింపుగా వెళ్లి ఊరి వాకిల్లో దూరి దేవతలకు టెంకాయలు కొట్టుకొని ఇళ్లకు చేరారు.